




# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)








Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 202 | శుక్రవారం 25 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


## 50 రోజుల్లో

## ఎవరి జనాభా ఎంతో తేల్చాం

### 2 లక్షల మందితో డోర్ టు డోర్ సర్వే..

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో కులగణన సర్వే చారిత్రాత్మకమని.. ఈ సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.అధికారంలోకి వస్తే కుల గణన నిర్వహిస్తామని ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన ఇచ్చిన మాట ప్రకారం పవర్‌లోకి రాగానే కులగణన చేశామని స్పష్టం చేశారు.

## అక్రమ బంగ్లాదేశీయుల బహిష్కరణ..

## భారత్‌పై హక్కుల సంస్థ ఆరోపణలు..



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల్ని భారతదేశం గుర్తించి, వారిని సొంత దేశానికి పంపిస్తోంది. ముఖ్యంగా పలు రాష్ట్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు దేశంలోకి చొరబడుతున్నారు. వీరందరిపై భారత్ ఇప్పుడు పోరాడుతోంది. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో వీరిని గుర్తించి సొంతదేశానికి తిప్పిపంపిస్తున్నారు. అయితే, ఇప్పుడు అంతర్జాతీయ హక్కుల సంస్థకు మాత్రం వీరిపై తెగ జాలి చూపిస్తోంది. భారత్ తీసుకుంటున్న చర్యలను విమర్శిస్తోంది.



# మోడీ బీసీ కాదు

# కన్వర్టెడ్ ఓబీసీ..

- ఆయన బీసీలకు ఏం చేయరు
- కుల గణన సర్వే తెలంగాణ మోడల్‌ను దేశానికి చూపించాం
- బీసీలకు 42% రిజర్వేషన్ కోసం మూడు బిల్లులు కేంద్రానికి పంపాం
- బీజేపీని కుల గణన దిశగా నడిపించిన ఘనత రాహుల్ గాంధీదే
- కుల గణన కేవలం సర్వే కాదు.. ఇది సొసైటీకి మెగా హెల్త్ చెకప్
- కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వం
- కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు లేకపోవడంతో వారిని జనగణన నుంచి తొలగించాం
- ఢిల్లీలో రేవంత్ పవర్ పాయింట్ ప్రజంటేషన్

**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అని సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు గురువారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎంపీలు, తదితర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు.

## సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర

**-మంత్రి తుమ్మల**

4 లో




## భారీగా లొంగిపోయిన మావోయిస్టులు..

### రూ.2 కోట్లకు పైగా రివార్డు



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణపూర్, సుక్మా, బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో మొత్తం 51 మంది మావోయిస్టులు ఆయుధాలను వీడి లొంగిపోయినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు.

## ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ

**: మంత్రి శ్రీధర్‌బాబు**



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఇన్వెస్టోపియా గ్లోబల్' అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దదని అన్నారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుట్రలను తిప్పికొడుతాం : బాల్క సుమన్




**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** గోదావరి నదీ జలాల విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను తిప్పికొడుతామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రగతి కుంటుపడింది. ఇందిరమ్మ రాజ్యం పేరిట ఎమర్జెన్సీ మళ్ళీ వచ్చింది. రేవంత్ రెడ్డి ఎన్నడూ తెలంగాణ అనలేదు. ఢిల్లీకి ఊడిగం చేస్తూ చంద్రబాబుకు గురుదక్షిణగా తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నాడు. రోజుకో డైవర్షన్ స్కీమ్ తో తన పబ్బం గడుపుకుంటున్నాడు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుట్ర చేసి బనక చర్ల ప్రాజెక్ట్ కు గోదావరి నదీ జలాలను తరలిస్తున్నారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు మా విద్యార్థి విభాగం నేతలను సన్నద్ధం చేసేందుకు సదస్సు ఏర్పాటు చేస్తున్నాం.

## భారత్-యూకే మధ్య వాణిజ్య ఒప్పందం



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** భారత్, యూకే మధ్య "స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)" కుదిరింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు యుకె ప్రధాని కీర్ సమక్షంలో వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మరియు బ్రిటిష్ వాణిజ్య మంత్రి జోనాథన్ రేనాల్డ్స్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు.ఈ ఒప్పందం భారతదేశ రైతులకు ప్రయోజనం చేకూర్చబోతోంది. భారత వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు ఇప్పుడు బ్రిటిష్ మార్కెట్‌లో సుంకాలు ప్రవేశించే వెసులుబాటు దొరికింది. భారత రైతులు, యూరప్ దేశాల రైతుల కన్నా మెరుగైన ప్రయోజనాలు పొందుతారు.

## తెలంగాణలో చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే




**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు.

## ఎప్పుడు మిమ్మల్ని మర్చిపోను..

### త్వరలో వాటి విధివిధానాలపై చర్చిద్దాం



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడడంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని, వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వైరాలో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న మహాసభకు తాను రావడం ఆనందంగా ఉందని, పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో తాను కొంతకాలం ఉన్నప్పటికీ జర్నలిస్టులకు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నానన్నారు.

## గ్రామాల లింక్ రోడ్లన్ని పూర్తి చేస్తాం

### ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం రూరల్, 24 జూలై (కెరటం న్యూస్):** గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణాలన్ని పూర్తి చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో గురువారం పర్యటించి పలు రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గోళ్లపాడు నుండి రామన్నపేట వరకు రూ. 3.52 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, పల్లెగూడెం – మంగళగూడెం ఆర్ బి రోడ్డు నుండి ఊటవాగు తండా వరకు రూ. 75 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పునఃనిర్మాణం పనులకు, మంగళగూడెం నుండి సర్వే నెం. 272 వరకు రూ.1.65 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణం, కొత్తూరు నుండి లకావత్ తండా వరకు రూ.2.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో బురద లేని అంతర్గత రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా కొనసాగిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

# గ్రామాల లింక్ రోడ్లన్ని పూర్తి చేస్తాం



మొదటి పేజీ తరువాయి

దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. రూ. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం రూ. 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేశామన్నారు. ఒఇంక మూడు విడుతలుగా ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవ్వరు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 10 వేల నుంచి రూ. 12 వేల రూపాయలకు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎన్నో కార్యక్రమాలు అమలుచేసి, అర్హులకు అందజేస్తున్నామని, ఇంకనూ చేయాల్సివుందని ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, డిఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎప్పుడు మిమ్మల్ని మర్చిపోను.. త్వరలో వాటి విధివిధానాలపై చర్చిద్దాం

మొదటి పేజీ తరువాయి

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో జర్నలిస్టులు పడ్డ బాధలు తనకు తెలుసని, జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉందని, ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నామన్నారు. నూతన అక్రిడేషన్ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రావడంలో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారన్నారు. జర్నలిస్టుల న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథం తో ముందుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలులో కొంత జాప్యం జరుగుతుందన్నారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుట్రలను తిప్పికొడుతాం : బాల్క సుమన్




**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** గోదావరి నదీ జలాల విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను తిప్పికొడుతామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రగతి కుంటుపడింది. ఇందిరమ్మ రాజ్యం పేరిట ఎమర్జెన్సీ మళ్ళీ వచ్చింది. రేవంత్ రెడ్డి ఎన్నడూ తెలంగాణ అనలేదు. డిల్లీకి ఊడిగం చేస్తూ చంద్రబాబుకు గురుదక్షిణగా తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నాడు. రోజుకో డైవర్షన్ స్కీమ్ తో తన పబ్బం గడుపుకుంటున్నాడు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుట్ర చేసి బనక చర్ల ప్రాజెక్ట్ కు గోదావరి నదీ జలాలను తరలిస్తున్నారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు మా విద్యార్థి విభాగం నేతలను సన్నద్ధం చేసేందుకు సదస్సు ఏర్పాటు చేస్తున్నాం. భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం అని బాల్క సుమన్ స్పష్టం చేశారు.

కెసిఆర్ పదేళ్ల పాలనలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నేతలు కుక్కిన పేనులా ఉన్నారు. కేసులు పెట్టి వేధించటం ఇందిరమ్మ పాలనా..? కేటీఆర్ బర్త్ డే ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ వాళ్ళు చింపి వేయటం అరాచకం. కృష్ణా గోదావరి జలాల్లో నీటి వాటా వచ్చే వరకు పోరాటం చేస్తాం. తెలంగాణకు కాంగ్రెస్ ఎలా అన్యాయం చేస్తుందో తెలియజేయడానికి బీఆర్ఎస్వీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించాలని పని చేస్తున్నారు. ఈ నెల 26వ తేదీన ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ లో విఎన్ఆర్ గార్డెన్స్ లో బీఆర్ఎస్వీ సదస్సులు నిర్వహిస్తున్నాం అని బాల్క సుమన్ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళన



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ బృందం గురువారం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో భేటీ ముగిసింది. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరును, బీసీ బిల్లుకు సంబంధించిన ఆర్డినెన్స్ గురించి సీఎం రేవంత్ వివరించారు. గురువారం ఉదయం జరిగిన ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులగణన, బీసీ కోటా బిల్లు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల గురించి ఢిల్లీ పెద్దలకు వివరించారు. బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను ఈ సందర్భంగా సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు రాహుల్ గాంధీ.

కేంద్రం ఒప్పుకోకపోతే దేశవ్యాప్త ఆందోళన: పీసీసీ చీఫ్

ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పుడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు.

# ఢిల్లీకి చేరిన బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు

**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై ఇప్పటికే అడ్వకేట్ జనరల్‌తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులతో గవర్నర్ చర్చించారు. అనంతరం ఈ బిల్లును కేంద్రానికి ఆయన పంపారు. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన ఈ బిల్లు.. గత మూడు వారాలుగా గవర్నర్ వద్ద ఉన్న సంగతి తెలిసిందే.

ఆ క్రమంలో ఈ బిల్లుపై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేశారు. వాటిని అడ్వకేట్ జనరల్‌తోపాటు సీనియర్ న్యాయవాదులు నివృత్తి చేశారు. అనంతరం కేంద్రానికి పంపారు. అయితే గతంలో సుప్రీంకోర్టు సైతం 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదంటూ ఇచ్చిన తీర్పును ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘించినట్లు అవుతుందా? లేదా? అంటూ గవర్నర్ అనుమానం వ్యక్తం చేశారు. అందులో భాగంగా న్యాయ సలహా కోసం కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖకు ఈ ఆర్డినెన్స్ పంపారు. ఇక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అంశంలో.. రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కొన్ని అధికారాలను కేటాయించింది. దీంతో రిజర్వేషన్లు పెంచుకునే అవకాశమున్నట్లు తెలుస్తుంది.

మరో వైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా బిల్లు ఆమోదం పొందితే.. వీటిని ఎన్నికల్లో అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుంది.

# అక్రమ బంగ్లాదేశీయుల బహిష్కరణ.. భారత్‌పై హక్కుల సంస్థ ఆరోపణలు..

మొదటి పేజీ తరువాయి

భారతదేశం "వందల మంది ముస్లింలను చట్టవిరుద్ధంగా బహిష్కరిస్తోంది" అని న్యూయార్క్‌కు చెందిన అంతర్జాతీయ ఎన్జీవో హ్యూమన్ రైట్స్ వాచ్(HRW) ఆరోపించింది. పత్రాలు లేని వలసదారులపై భారత్ తీసుకుంటున్న చర్యలు మతపరమైన పక్షపాతంతో జరుగుతున్నాయని ఆరోపించింది. బంగ్లాదేశ్‌కు బహిష్కరించిన వారిలో భారతీయులు, ముఖ్యంగా ముస్లింలు ఉన్నారని చెప్పింది. భారతదేశానికి సార్వభౌమ దేశంగా అక్రమ వలసదారుల్ని బహిష్కరించే హక్కు ఉందని, భారత చట్టం ప్రకారం, విదేశీయులుగా తేలిన రోహింగ్యాలను బహిష్కరించాలని సుప్రీంకోర్టు మేలో తీర్పు ఇచ్చింది. మే 2025 నుండి, ప్రభుత్వం వందలాది మంది జాతి బెంగాలీ మాట్లాడే ముస్లింలను "అక్రమ వలసదారులు" అని పేర్కొంటూ బంగ్లాదేశ్‌కు బహిష్కరించడానికి కార్యకలాపాలను ముమ్మరం చేసిందని HRW నివేదిక ఆరోపించింది.

బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వారితో దేశంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వీరు ఉగ్రవాదం, నేరాల్లో పాలుపంచుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అక్రమ వలసదారుల్ని అధికారులు గుర్తించి, వారి దేశానికి డిపోర్ట్ చేస్తున్నారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్ , జార?ండ్ వంటి రాష్ట్రాల్లోని చాలా జిల్లాలు అక్రమ వలసలకు కేంద్రంగా మారాయని పలువురు నాయకులు, నిపుణులు చెబుతున్నారు. బంగ్లాదేశ్ వలసలు భౌగోళిక, మతపరమైన మార్పులకు కారణమైంది, ఈ దేశ ప్రజలపై జులుం చెలాయిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2016 డేటా ప్రకారం, భారతదేశంలో దాదాపు 20 మిలియన్ల అక్రమ బంగ్లాదేశ్ వలసదారులు నివసిస్తున్నారు. కొందరు అక్రమంగా భారత గుర్తింపును సంపాదించి, ఈ దేశ ఎన్నికల్లో పాల్గొనడం, పోటీ చేయడం చేస్తుండటం ఆందోళనకరంగా మారింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు.. రూ.2 కోట్లకు పైగా రివార్డు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. 2024 నుంచి ఇప్పటి వరకూ బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లలో 185 మంది మావోలు హతమయ్యారని వెల్లడించారు. మరో 803 మంది అరెస్ట్ అవ్వగా.. 431 మంది లొంగిపోయారని తెలిపారు.

బీజాపూర్ జిల్లా బస్తర్ ఐజీ ఎదుట 25 మంది లొంగిపోగా.. వారిపై రూ.1.15 కోట్ల రివార్డు ఉన్నట్లు తెలిపారు. లొంగిపోయిన మావోలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అలాగే కాంకేర్ జిల్లా ఎస్పీ కల్యాణ్ ఎదుట 13 మంది లొంగిపోగా.. వారిపై రూ.62 లక్షల రివార్డు ఉందని పేర్కొన్నారు. సుక్మా ఎస్పీ కిరణ్ జవాన్ ఎదుట ఐదుగురు లొంగిపోగా.. వారిపై రూ.6 లక్షల రివార్డున్నట్లు చెప్పారు. ఇక నారాయణపూర్ ఎస్పీ రాబిన్ సన్ గుడియా ఎదుట నలుగురు మహిళా మవోయిస్టులు సహా.. 8 మంది లొంగిపోగా వారిలో కమాండర్ కమలేష్ కూడా ఉన్నారని ఎస్పీ వివరించారు. వారందరిపై రూ.33 లక్షల రివార్డు ఉన్నట్లు చెప్పారు.

# ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఇన్వెస్టోపియా గ్లోబల్' అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దదని అన్నారు. "2024 – 25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది. రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్–జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ – 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ.. ఫిన్‌టెక్, క్లైమేట్–టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయి" అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# తెలంగాణలో చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మల్లికార్జున ఖర్గే. కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే.దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

# భారత్-యూకే మధ్య వాణిజ్య ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

పసుపు, మిరియాలు, యాలకుల వంటి భారతీయ ఉత్పత్తులు, మామిడి గుజ్జు, ఊరగాయలు, పప్పు ధాన్యాలు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు కొత్త ఒప్పందం ప్రకారం సుంకాలు లేకుండా యూకే మార్కెట్‌లోకి వెళ్తాయి. ఇది రైతుల మార్కెట్ పరిధిని పెంచుతుంది. వారికి లాభాలను తీసుకువస్తుంది.

యూకే నుంచి వచ్చే దిగుమతులు కూడా విస్తారమైన భారతీయ మార్కెట్ లోకి ప్రవేశిస్తాయి. అయితే, సున్నితమైన భారత దేశ వ్యవసాయ రంగాన్ని బ్రిటిష్ దిగుమతుల నుంచి రక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెబుతోంది. దేశీయ రైతులపై ప్రభావం పడకుండా చూసుకోవడానికి పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఓట్స్,తినదగిన నూనెలపై ఎటువంటి సుంకం రాయితీలు ఉండవు.

ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతదేశ మత్స్య రంగానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ మరియు తమిళనాడు వంటి తీరప్రాంత రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. యూకేలో ప్రస్తుతం 4.2 శాతం నుంచి 8.5 శాతం వరకు రొయ్యలు, ట్యూనా, చేపలు, మాంసంపై సుంకాలు ఉన్నాయి. ఈ ట్రేడ్ డీల్ తర్వాత ఈ ఉత్పత్తులు ఎలాంటి సుంకం లేకుండా యూకే మార్కెట్‌లోకి వెళ్తాయి. తోలు, ఫుట్ వేర్, దుస్తుల ఎగుమతి కూడా సులభం అవుతుంది. యూకే నుంచి దిగుమతి చేసుకునే కార్లు, విస్కీ, వైద్య పరికరాలు భారతదేశానికి చౌక ధరలకు దొరుకుతాయి.

# మోడీ బీసీ కాదు కన్వర్టెడ్ ఓబీసీ..

మొదటి పేజీ తరువాయి

దేశానికి ఒక దిశను చూపించేలా కుల గణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చచేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు.

మీరే ఒప్పించాలి:

కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# 50 రోజుల్లో ఎవరి జనాభా ఎంతో తేల్చాం 2 లక్షల మందితో డోర్ టు డోర్ సర్వే..

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**న్యూస్ డెస్క్, 24 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో కులగణన సర్వే చారిత్రాత్మకమని.. ఈ సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన సర్వేపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు గురువారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే కుల గణన నిర్వహిస్తామని ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన ఇచ్చిన మాట ప్రకారం పవర్‌లోకి రాగానే కులగణన చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో డోర్ టు డోర్ తిరిగి జనాభాను లెక్కించామని తెలిపారు. దాదాపు రెండు లక్షల మంది సిబ్బందితో 50 రోజుల్లో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించి.. ఎవరి జనాభా ఎంతో తేల్చామని చెప్పారు. పకడ్బందీగా సర్వే చేయించి డిజిటలైజ్ చేశామన్నారు. డేటా ఎంట్రీని ఎన్యుమరేటరే దగ్గరుండి చేయించారని.. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడ్డామన్నారు. అనంతరం కుల గణన నివేదికను అసెంబ్లీలో చర్చించి ఆమోదం తెలిపామన్నారు. ఈ సర్వే ప్రకారం ఓబీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన రెండు బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కల్పించాలని ఉద్దేశించిన ఆర్డినెన్స్‌ను ఇప్పటికే గవర్నర్?కు పంపించామని చెప్పారు. విస్తృత సంప్రదింపులతో క్యాస్ట్ సర్వే పూర్తి చేయగలిగామన్నారు భట్టి.

## సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర -మంత్రి తుమ్మల

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి
### మంత్రి పొంగులేటి
### ఉత్సాహపూరిత వాతావరణంలో ఐజెయు జిల్లా మహాసభ
### హాజరైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ, రాంనారాయణ



వైరా, 24 జూలై (కెరటం న్యూస్): సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని మీరందిస్తున్న సమాచారాన్ని నిరంతరం పరిశీలించి తగు సూచనలు చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జర్నలిజం సమాజహితం కోరాలని జర్నలిస్టుగా పనిచేసేందుకు దక్కిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి -వందలాది మంది జర్నలిస్టులు మహాసభకు తరలి వచ్చారు. మహాసభను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టు మిత్రులు నాకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందించారన్నారు. దేశంలో నాలుగు ప్రధాన వ్యవస్థల్లో మీడియా ఒకటని అన్ని వ్యవస్థలు గాడి తప్పినట్లే మీడియా కూడా గాడి తప్పిందని నిబద్ధతతో పని చేసి తిరిగి వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గతంలో కృషి చేశానని మరో మారు సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత మంత్రులతో మాట్లాడతానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి -తీసుకెళ్తానన్నారు. ఐజెయు జర్నలిస్టు పక్షాన నిలబడి మరింత బలపడాలని తుమ్మల ఆకాంక్షించారు.



**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి -మంత్రి పొంగులేటి**

జర్నలిస్టులు నేను అధికారంలో ఉన్నా లేకపోయినా నేను రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుంచి వెన్నంటి నిలిచారని వారి సమస్యలా -పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. -టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రిడేషన్లు, హెల్త్ కార్డులకు సంబంధించి అతి త్వరలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో జర్నలిస్టు సంఘాలతో కూర్చుని అక్రిడేషన్లకు సంబంధించి విధి విధానాలు -రూపొందిస్తామని ఆయన తెలిపారు. అక్రిడేషన్ల సమస్య పరిష్కారమైతే హెల్త్ కార్డుల సమస్య కూడా పరిష్కారమవుతుందన్నారు. -సమాజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల పక్షాన ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఇందుకు సంబంధించి ఇందిరమ్మ ప్రభుత్వానికి మరో ఆలోచన లేదన్నారు. గతంలో జర్నలిస్టులు నిర్బంధాలను ఎదుర్కొన్నారని అనేక ఇబ్బందులు పడ్డారని కానీ ఈ ప్రభుత్వంలో నిర్భయంగా వార్తలు రాసే స్వేచ్ఛను కల్పిస్తున్నామన్నారు. జర్నలిస్టు ఇండ్ల స్థలాలు ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతుందని పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల హక్కులకు ఎవరు భంగం కలిగించినా సహించబోమని ఆయన తెలిపారు.

**హక్కులు, సంక్షేమం కోసం పోరాటం : విరాహత్ అలీ, రాంనారాయణ**

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ఐజెయు పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ లు తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా కొనసాగుతున్న టియుడబ్ల్యూజె (ఐజెయు) అనేక హక్కులు సాధించిందని భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించేందుకు పోరాడుతుందన్నారు. పాలకులు ఎవరైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రశేషు, మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణ మురారి, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, ఖమ్మం జిల్లాకు చెందిన యూనియన్ నాయకులు మైసా పాపారావు, నలజాల వెంకట్రావు, కనకం సైదులు, భూపాల్, మహేందర్, నారాయణ, శివానంద, సత్యనారాయణ, మురళి, పురుషోత్తం, శ్రీనివాస్, చారి, కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ
## యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందజేత



దంతాలపల్లి, 24 జూలై (కెరటం న్యూస్): ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) దశలవారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ దంతాలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మండల తహసీల్దారు కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి జిల్లా మరియు మండల బాధ్యులు టి. రవీందర్ మరియు కే. వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టి, బడి ఈడు పిల్లలు ప్రైవేటుకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనర్ బెనిఫిట్స్ ను విడుదల చేయాలన్నారు. పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని కోరారు. 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలతో పాటు జి.హెచ్.ఎం, ఎస్.ఎ, పి.ఎస్.హెచ్.ఎం పదోన్నతులకు షెడ్యూల్ ను విడుదల చేయాలని, 5571 పి.ఎస్.హెచ్.ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని (ఇ హెచ్ ఎస్) మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలన్నారు. మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను, కెజిబివి,యు.ఆర్.ఎస్, సమగ్రశిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి బాధ్యులు టి సురేంద్ర గుప్తా, పరంకుశ చారి , బొబ్బిలి వెంకన్న, రుద్రమరాజు, సంతోష్, యాకయ్య, చిరంజీవి, రామ్మూర్తి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ నటులు లేకుండా
## వారం రోజుల్లో రూ.150 కోట్లు..



మూవీ న్యూస్, 24 జూలై (కెరటం న్యూస్): బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, ‘సైయారా’ చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటువంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ‘సైయారా’ టీమ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

## తిరిగి రావడానికి సిద్ధమైన
## ‘లవర్ బాయ్’ అబ్బాస్!




మూవీ న్యూస్, 24 జూలై (కెరటం న్యూస్): ‘ప్రేమదేశం’, ‘శీను’, ‘జస్టిస్ చౌదరి’, ‘ అవును వాల్మీ’ వంటి సినిమాల్లో తన అందం, అభినయంతో యువతను ఎంతగానో ఆకట్టుకున్న అబ్బాస్‌కు, ‘లవర్ బాయ్’ ఇమేజ్ తెచ్చిన సినిమాలు చాలా ఉన్నాయి. అయితే, ఆ తర్వాత అవకాశాలు తగ్గడంతో కొంతకాలం విదేశాల్లో స్థిరపడి, సినిమాలకు బ్రేక్ ఇచ్చారు. చివరిసారిగా ఆయన 2014లో విడుదలైన తమిళ బయోపిక్ ‘రామానుజన్’ చిత్రంలో కనిపించారు. ఆ తర్వాత సినిమాలకు దూరమై పోయిన అబ్బాస్, తాజాగా మళ్లీ వెండితెరపై కనిపించేందుకు సిద్ధమవుతున్నారు.ఇప్పుడు ఆయన తిరిగి సినిమాల్లోకి రావాలనుకోవడం సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వివిధ వర్గాలలో వినిపిస్తున్న వార్తల ప్రకారం, అబ్బాస్ ప్రస్తుతం ఒక మల్టీ-స్టారర్ సినిమాలో కీలక పాత్రకు ఎంపికైనట్లు తెలుస్తోంది. ఇదో ఇంటెన్స్ ఫ్యామిలీ డ్రామా, లేదా సస్పెన్స్ థ్రిల్లర్ కావచ్చని ఇండస్ట్రీ బజ్. గతంలో హీరోగా వెలిగిన ఆయన, ఇప్పుడు నెగిటివ్ షేడ్స్ కలిగిన రోల్స్ చేయడానికి రెడీగా ఉన్నట్లు సమాచారం. దీనికి తోడు ఆయన తాజా లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో అబ్బాస్ వయసు పెరిగినా, ఇప్పటికీ ఆయనలో ఉన్న హ్యాండ్సమ్ లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్ మాత్రం మారలేదని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. కొత్త తరం హీరోలతో కలిసి అబ్బాస్ ఓ బలమైన క్యారెక్టర్ రీ ఎంట్రీ ఇస్తే, అది తాను గతంలో చేసిన క్యారెక్టర్‌లకు సీరియస్ వెర్షన్ అయ్యే ఛాన్స్ ఉంది.

## ఆ సినిమాలో మరో రోల్‌కు
## అనుకున్నారు కానీ : ఫహాద్ ఫాజిల్



మూవీ న్యూస్, 24 జూలై (కెరటం న్యూస్): ఇప్పటికే కోలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించిన మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ మరో సినిమాతో పలకరించనున్నారు. వడివేలుతో కలిసి ఆయన నటించిన కామెడీ థ్రిల్లర్ మూవీ ‘మారీశన్’. ఈ చిత్రం ఈనెల 25న విడుదల కానుంది. ఈనేపథ్యంలో పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఫహాద్.. ఇంతకుముందు నటించిన ‘వేట్టయన్’ గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. తనను వేట్టయాన్ దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ మరో రోల్ కోసం అనుకున్నారని, కథ విన్న తర్వాత తానే ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ పాత్రను ఎంపిక చేసుకున్నానని ఫహాద్ తెలిపారు. మూవీ షూటింగ్‌కు కొన్ని రోజుల ముందు తాను బ్యాటరీ క్యారెక్టర్‌ను చేస్తాననడంతో.. దర్శకుడు పలు మార్పులు చేశారని పేర్కొన్నారు. తాను ఏదైనా పాత్ర ఎంపిక చేసుకుంటే.. అది ఎలా ఉంటే బాగుంటుందోనని పలు కోణాల్లో ఆలోచిస్తానని చెప్పారు. రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన యాక్షన్ డ్రామా ‘వేట్టయన్’ గతేడాది విడుదలైన సంగతి తెలిసిందే. బ్యాటరీగా ఫహాద్ నవ్వులు పంచుతూనే.. ఓ కీలక కేసును ముందుకు నడిపిస్తారు.